సమగ్రంగా సర్వే నిర్వహించాలి

కాగజ్‌నగర్, నవంబర్ 17 : ఇంటింటి సర్వే సమగ్రంగా, పూర్తి వివరాలతో నిర్వహించాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, కాగజ్‌నగర్ అదనపు కలెక్టర్ శ్రద్ధా శుక్లా అన్నారు. కాగజ్‌నగర్ పట్టణంలోని ఎన్‌జీవో కాలనీలో ఆదివారం నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, త్వరితగతినా సర్వే పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కిరణ్‌కుమార్, కార్యదర్శి సునీల్, సిబ్బంది పాల్గొన్నారు.

గిరిజనులపై దాడి హేయమైన చర్య

సమగ్ర సర్వే వివరాలు తెలుసుకుంటున్న అదనపు కలెక్టర్, సబ్ కలెక్టర్

కాసిపేట, నవంబర్ 17 : గిరిజనులపై ప్రభుత్వ దాడి హేయమైన చర్య అని సేవలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజ్మీరా తిరుపతి నాయక్ మండిపడ్డారు. కాసిపేట మండలం సోమగూడెంలో సేవాలాల్ సేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్లలో గిరిజనులపై జరిగిన దాడికి రేవంత్ రెడ్డి బాధ్యత వహిస్తూ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పసి పిల్లలు, మహిళలు అని కూడా చూడకుండా పోలీసులు వారి ప్రతాపం చూపిస్తున్నారని, ఇది అప్రజాస్వామికమని మండిపడ్డారు. ప్రభుత్వం భేషరతుగా గిరిజనులపై నమోదు చేసిన కేసులను వెంటనే వెనక్కి తీసుకోవాలని, లేకోతే ఈ సర్కార్‌పై సేవాలాల్ సేన పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు జాదవ్ గజానంద్ నాయక్, లంబాడీతండా(కే) గ్రామ అధ్యక్షుడు బానోతు రాజు నాయక్, బానోత్ పరశురాం నాయక్, భూక్యా రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బోనాలు

అమ్మవార్లకు బోనాలు వండుతున్న భక్తులు

కోటపల్లి, నవంబర్ 17 : కోటపల్లి మండలం జనగామ గ్రామంలో మదనపోచమ్మ జాతర వైభవంగా కొనసాగుతున్నది. కోటపల్లి మండలంతో పాటు, చుట్టు పక్కల మండలాలు, మహారాష్ట్ర నుంచి భక్తులు తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవార్లకు బోనాలు సమర్పించి, పట్నాలు వేసి పూజలు చేశారు. జాతరలో సందడి వాతావరణం ఏర్పడింది.

మాదిగలకు తీవ్ర అన్యాయం

దండేపల్లి, నవంబర్16 : రేవంత్‌రెడ్డి సర్కారు మాదిగలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో పాటు, వర్గీకరణ జాప్యం చేస్తూ తీవ్ర అన్యాయానికి గురిచేస్తున్నదని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చెన్నూరి సమ్మయ్య మాదిగ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శనిగారపు మురళికృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. దండేపల్లిలో ఆదివారం ఎమ్మార్పీఎస్ మండల సమావేశంలో మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మంథెన నవీన్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా లింగంపెల్లి మహేందర్, రజనీకాంత్, ప్రధాన కార్యదర్శిగా ఆవుల శ్రీనివాస్, కార్యదర్శిగా జూల రమేశ్, ప్రచార కార్యదర్శిగా రమణ, కోశాధికారిగా వినయ్‌రాజ్, సంయుక్త కార్యదర్శిగా అంజిత్, సహాయకార్యదర్శిగా తిరుపతి ఎన్నికయ్యారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి చిప్పకుర్తి సతీశ్, అంబేద్కర్ మండలాధ్యక్షుడు ఎల్ బాపు, ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి తగరపు సత్యం మాదిగ, బచ్చల అంజన్న, కొల్లూరి రవికుమార్, గంగన్న, రమేశ్, నవీన్, సుభాష్, భానుచందర్, పున్నం తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాల అర్బన్ : పరీక్షాకేంద్రాన్ని పరిశీలిస్తున్న మంచిర్యాల డీసీపీ భాస్కర్

కాగజ్‌నగర్ : పరీక్షా కేంద్రం వద్ద నోటీసు బోర్డుపై గదుల నంబర్ చూసుకుంటున్న అభ్యర్థులు

మందమర్రిలో పోలీసులను వేడుకుంటున్న ఆలస్యంగా వచ్చిన అభ్యర్థిని

ప్రశాంతంగా గ్రూప్-3 పరీక్ష

- మంచిర్యాలలో డీసీపీ, కాగజ్‌నగర్‌లో సబ్ కలెక్టర్, డీఎస్పీ పర్యవేక్షణ
- పలు చోట్ల ఆలస్యంగా వచ్చిన అభ్యర్థులు.. అనుమతించని సిబ్బంది

మంచిర్యాల అర్బన్, నవంబర్ 17 : జిల్లాలో మొదటి రోజు ఆదివారం గ్రూప్-3 పరీక్ష ప్రశాంత వాతావరణంలో ముగిసింది. మంచిర్యాల పట్టణంలోని ఆర్‌బీహెచ్‌వీ స్కూల్, సీవీ రామన్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన గ్రూప్-3 పరీక్షా కేంద్రాలను మంచిర్యాల డీసీపీ భాస్కర్ పరిశీలించారు. బందోబస్తు ఏర్పాట్లు, ఎగ్జామ్స్ షీట్స్ స్ట్రాంగ్ రూమ్ తరలింపు గురించి పోలీస్ అధికారులకు, సిబ్బందికి తగు సూచనలు, సలహాలు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద (144 సెక్షన్) 163 బీఎన్‌ఎస్‌ఎస్ అమల్లో ఉన్నందున 500 మీటర్ల లోపు ఎవరు కూడా గుమిగూడవద్దని సూచించారు.

సీసీసీ నస్పూర్, నవంబర్ 17 : సీసీసీ నస్పూర్‌లోని ఆక్స్‌ఫర్డ్, మార్టిన్ గ్రామర్, తీగల్ పహాడ్ జడ్పీ, సీసీసీ సింగరేణి హైస్కూళ్లు, సింగరేణి పాలిటెక్నిక్ కళాశాలలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ 5 పరీక్ష కేంద్రాల్లో 1300 మంది అభ్యర్థులను కేటాయించారు. అభ్యర్థులంతా గంట ముందుగానే కేంద్రాల వద్దకు చేరుకున్నారు. నస్పూర్‌లోని ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో పరీక్షా కేంద్రాన్ని డీసీపీ భాస్కర్ సందర్శించారు.

కాగజ్‌నగర్, నవంబర్ 17 : కాగజ్‌నగర్ పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అభ్యర్థుల సౌకర్యార్థం పోలీసుల ఆధ్వర్యంలో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశారు. వాహనాల ద్వారా అభ్యర్థులను పరీక్షాకేంద్రాలకు తరలించారు. పట్టణంలో 9 పరీక్షలు ఏర్పాటు చేసి, భారీ బందోబస్తు మధ్య నిర్వహించారు. కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధాశుక్లా, కాగజ్‌నగర్ డీఎస్పీ రామనుజం కేంద్రాలను పర్యవేక్షించారు. వాహనాలు అందుబాటులో లేని నేపథ్యంలో పట్టణ ఎస్ఐ దీకొండ రమేశ్ ఓ దివ్యాంగుడిని తన సొంత వాహనంలో కేంద్రానికి తీసుకెళ్లారు. వసుంధర డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన కేంద్రానికి కాగజ్‌నగర్ మండలం చిన్న రాస్పల్లి గ్రామానికి చెందిన బీ సంతోష్ 2 నిమిషాలు ఆలస్యంగా రావడంతో సిబ్బంది అనుమతించలేదు. నవోదయ విద్యాలయంలోని గ్రూపు-3 కేంద్రానికి ముగ్గురు అభ్యర్థులు ఆలస్యంగా వచ్చి, వెనుదిరిగారు.

మందమర్రి, నవంబర్ 17 : మందమర్రి, క్యాతనపల్లి మున్సిపాలిటీల్లో 2,064 మంది అభ్యర్థులకు గాను 8 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పట్టణంలోని కార్మెల్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కేంద్రానికి ఆలస్యంగా వచ్చిన ఓ మహిళాఅభ్యర్థి.. భద్రతా సిబ్బందిని వేడుకున్నా అనుమతించలేదు. మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి, ఎస్ఐ రాజశేఖర్, అదనపు ఎస్ఐ శ్రీనివాస్, రామకృష్ణాపూర్ ఎస్ఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో 60 మంది సిబ్బందితో భద్రతా ఏర్పాట్లు చేశారు.

అలరించిన కవి సమ్మేళనం

పద్య, గేయ, వచన కవితలతో ఆకట్టుకున్న కవులు

పుస్తక ఆవిష్కరణ చేస్తున్న కవులు

ఆసిఫాబాద్ టౌన్, నవంబర్ 17 : గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఆదివారం నిర్వహించిన కవి సమ్మేళనం ఆకట్టుకున్నది. ఆసిఫాబాద్ కవుల సంఘం(ఆకసం) సభ్యులు హాజరై, పద్య, గేయ, వచన కవితలతో అలరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ మర్యాల ఉదయ్ బాబు, గ్రంథాలయ కార్యదర్శి సదానందం, సిబ్బంది ఆధ్వర్యంలో కవులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఉదయబాబు కవులు సమాజ సంస్కర్తలుగా అభివర్ణించారు. సామాజిక స్పృహతో కూడిన రచనలు చేసి స్ఫూర్తిగా నిలవాలన్నారు. అనంతరం ప్రముఖ పద్య, కవి ధర్మపురి వెంకటేశ్వర్లు రచించిన వసుధ శతక పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆకసం అధ్యక్షుడు నల్లగొండ రమేశ్, కార్యదర్శి శ్రీరామ్ సత్యనారాయణ, గౌరవ సలహాదారు అవధాని మాడుగుల నారాయణమూర్తి, గుర్రాల వెంకటేశ్వర్లు, ధర్మపురి వెంకటేశ్వర్లు, చిలుకూరి రాధాకృష్ణ చారి, మాడిశెట్టి శ్రీనివాస్, మంచికట్ల రాజన్న, ఇసాక్, పెంటయ్య, సాయిని శ్రీదేవి, కాచం సరిత, దేవరాజు రేవతి, శ్రీలత, తదితరులు పాల్గొని తమ కవితలు వినిపించారు.

గంజాయి పట్టివేత

జైనూర్, నవంబర్ 17 : అక్రమంగా గంజాయి తరలిస్తున్న జగిత్యాల జిల్లా రాయికల్ మండలం జగన్నాథ్‌పూర్ గ్రామానికి చెందిన మడావి జంగు, మడావి బిర్‌షావ్‌ను జైనూర్‌లోని శివనూర్ చౌరస్తా వద్ద పట్టుకున్నట్లు ఎస్ఐ డీ సాగర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం శివనూర్ చౌరస్తా వద్ద వాహనాల తనిఖీ చేస్తున్న క్రమంలో ఇద్దరు బైక్‌పై అనుమానాస్పదంగా కనిపించారు. వారిని పట్టుకొని విచారించడంతో పాటు, తనిఖీ చేయగా సుమారు 250 గ్రాముల ఎండు గంజాయి లభ్యమైంది. సిర్పూర్ మండలానికి చెందిన మడావి ఇఫ్రు నుంచి గంజాయి కొనుగోలు చేసినట్లు వారు ఒప్పుకున్నారని ఎస్ఐ తెలిపారు. గంజాయిని స్వాధీనం చేసుకొని, సదరు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు.

గంజాయి తరలిస్తున్న వారిని పట్టుకున్న పోలీసులు

అనారోగ్యంతో హెడ్ కానిస్టేబుల్ మృతి

బషీరుద్దీన్(ఫైల్)

ఆసిఫాబాద్ టౌన్, నవంబర్ 17 : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఈజాగం పోలీస్ స్టేషన్ హెడ్‌కానిస్టేబుల్ బషీరుద్దీన్ ఆదివారం అనారోగ్యంతో మృచెందాడు. బాధిత కుటుంబానికి ఎస్పీ డీవీ శ్రీనివాసరావు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులకు పోలీస్ శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. దీంతో పాటు, తక్షణ సాయం రూ. 20వేలు అందజేశారు. పోలీస్ శాఖ నుంచి అందవలసిన అన్ని రకాల బెనిఫిట్స్‌ను వీలైనంత త్వరగా కుటుంబ సభ్యులకు అందజేస్తామని తెలిపారు.

నేడు బీఆర్ఎస్ నాయకుల సమావేశం

కాగజ్‌నగర్, నవంబర్ 17 : కాగజ్‌నగర్ పట్టణంలోని డాడానగర్ సమీపంలో గల బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నివాసంలో ఆయన ఆదేశాల మేరకు సోమవారం నాయకుల సమావేశం నిర్వహిస్తున్నట్లు సిర్పూర్ నియోజకవర్గం కన్వీనర్ లెండుగూరే శ్యాంరావ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి అన్ని మండల కన్వీనర్లు, మహిళా కన్వీనర్లు, యూత్ కన్వీనర్లు, పార్టీ నియోజకవర్గస్థాయి నాయకులు, పట్టణ కమిటీ అధ్యక్షులు, పట్టణ కమిటీ సభ్యులు, పట్టణ యూత్ కమిటీ నాయకులు, పట్టణ మహిళా అధ్యక్షురాల్లు, మహిళ నాయకులు విధిగా హాజరు కావాలని కోరారు.

దరఖాస్తుల స్వీకరణ

హాజీపూర్, నవంబర్ 17; మంచిర్యాల జిల్లాలోని మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాల/కళాశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో బోధించేందుకు అతిథి ఉపాధ్యాయుల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎంజేపీ జిల్లా కన్వీనర శ్రీధర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అందుకు సబ్జెక్టుల వారీగా తెలుగులో పీజీటీ ఉమెన్ ఒక్క పోస్టు, ఇంగ్లిష్, జువాలోజీలో జేఎల్ ఉమెన్ ఒక్కో పోస్టు, సోషల్‌లో జనరల్ రెండు, ఉమెన్ ఒక్క పోస్టు కోసం దరకాస్తులు స్వీకరించనున్నట్లు వివరించారు. సంబంధిత సబ్జెక్టుల్లో పీజీ, బీఈడీ పూర్తిచేసి టెట్ కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 19వ తేదీన గుడిపేట మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాలలో రెండు జతల జిరాక్స్ కాపీలతో పాటు, నిజ ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలని సూచించారు. ఎంపికైన అభ్యర్థులకు అదేరోజు డెమో క్లాసులు తీసుకోనున్నట్లు తెలిపారు.

కేజీబీవీలో పలు పోస్టులకు..

కాగజ్‌నగర్, నవంబర్ 17: కాగజ్‌నగర్ పట్టణంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయం (కేజీబీవీ)లో ఖాళీగా ఉన్న నైట్ వాచ్ ఉమెన్ (1), డే వాచ్ ఉమెన్ (1), అసిస్టెంట్ కుక్ (1), స్వీపర్ (1) పోస్టులకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈవో ప్రభాకర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 18 నుంచి 45 ఏళ్లు గల స్థానిక మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. స్వీపర్, అసిస్టెంట్ కుక్ పోస్ట్ కోసం ఏడోతరగతి ఉత్తీర్ణులై ఉండాలని, నివాస ధ్రువీకరణ పత్రం, ఏడో తరగతి పాస్ మెమో, బోనఫైడ్‌తో హాజరు కావాలని సూచించారు. డే /నైట్ వాచ్ ఉమెన్ కోసం పదోతరగతి ఉత్తీర్ణులై ఉండాలని, నివాస ధ్రువీకరణ పత్రం, పదోతరగతి పాస్ సర్టిఫికేట్, బోనఫైడ్‌తో ఈ నెల 23న సాయంత్రం 4 గంటలలోగా ప్రతీ పోస్ట్‌కు వేర్వురుగా దరఖాస్తులను కాగజ్‌నగర్‌లోని మండల విద్యా వనరుల కేంద్రంలో సమర్పించాలని సూచించారు.

ఉరేసుకొని యువకుడి ఆత్మహత్య

మంచిర్యాల అర్బన్, నవంబర్ 17 : మంచిర్యాల పట్టణంలో ఎన్టీఆర్ నగర్‌కు చెందిన శ్రీరాముల అనుదీప్ (30) శనివారం ఆర్ధరాత్రి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు మంచిర్యాల ఎస్ఐ వినిత తెలిపారు. అనుదీప్ తండ్రి జగన్ గతంలోనే చనిపోగా, డ్రైవర్ పని చేసుకుంటూ తల్లి ఉమతో కలిసి ఉంటున్నాడు. ఈ క్రమంలో మనస్థాపానికి గురై, గతంలో ఓ సారి రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అప్పటి నుంచి పెండ్లి కాదేమోనని మనస్థాపంతో మద్యానికి బానిసై శనివారం ఆర్ధరాత్రి ఉరేసుకున్నాడు. తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

జిల్లాస్థాయి బాక్సింగ్ ఎంపిక పోటీలు

నస్పూర్, నవంబర్ 17 : గుడిపేటలోని మహాత్మాజ్యోతి బాపూలే గురుకుల పాఠశాలలో ఈ నెల 19న బాల బాలికల ఎస్‌జీఎఫ్ జిల్లాస్థాయి బాక్సింగ్ (అండర్ -14) ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు మంచిర్యాల డీఈవో యాదయ్య తెలిపారు. క్రీడాకారులు ఉదయం 8 గంటలకు రిపోర్టు చేయాలని సూచించారు. మరిన్ని వివరాలకు 99489 89948, 98664 49143 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

విజయవంతం చేయండి

మంచిర్యాల(ఏసీసీ), నవంబర్ 17 : ఈ నెల 30న జరిగే బీసీ సదస్సును విజయవంతం చేయాలని బీసీ జేఏసీ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం మంచిర్యాల బీసీ భవన్‌లో వారు మాట్లాడారు. బీసీ రిజర్వేషన్ల కోసం పోరాటాలు చేయాలన్నారు. నాయకులు మనోహర్, శ్రీనివాస్, రాజేశం, మల్లయ్య, అంజయ్య, చంద్రమౌళి, అఖిల్, రాజన్న, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల సీజ్

జన్నారం, నవంబర్ 17 : ఇందన్‌పెల్లి రేంజ్ పరిధిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను ఆదివారం సీజ్ చేసినట్లు రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్ తెలిపారు. అనుమతులు లేకుండా అటవీ ప్రాంతం నుంచి ఇసుకను ట్రాక్టర్ల ద్వారా తరలిస్తుండడంతో వాటిని పట్టుకొని రేంజ్ కార్యాలయానికి తరలించినట్లు పేర్కొన్నారు.

చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి



మాట్లాడుతున్న సార్‌మేడీ ఆనంద్‌రావ్

సిర్పూర్(యూ), నవంబర్ 17 : ఆదివాసీ ప్రజల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన ఆదివాసీ, ఏజెన్సీ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని మహగాం రాయిసెంటర్ సార్‌మేడీ ఆత్రం ఆనంద్‌రావ్ అన్నారు. మహగాంలో ఆదివారం రాయిసెంటర్ అమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. భారత రాజ్యాంగం ఆదివాసుల కోసం కొన్ని ప్రత్యేక చట్టాలను ఏర్పాటు చేసిందన్నారు. ఈ చట్టాలు సక్రమంగా అమలుకాకపోవడంతో ఆదివాసులు అభివృద్ధికి నోచుకోవడం లేదని పేర్కొన్నారు. శ్రమ దోపిడీకి గురవుతున్నారన్నారు. వివిధ గ్రామాల పటేళ్లు మెస్రం శ్యాంరావ్, తొడసం భగవంత్‌రావ్, లచ్చు, గుణవంత్‌రావ్, బాపురావ్, ఆనంద్, నాగోరావ్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి దేవస్థానంలో పూజలు

రెబ్బెన, నవంబర్ 17 : కార్తీకమాసం పురస్కరించుకొని రెబ్బెన మండలం ఇందిరానగర్ శ్రీ కనకదుర్గాదేవి స్వయంభూ మహాంకాళి దేవస్థానంలో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి ఒడి బియ్యం, నైవేద్యాలు, పట్టు వస్త్రాలు సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకుడు దేవర వినోద్‌స్వామి భక్తులకు తీర్థప్రసాదాలు అందించి, అన్నదానం ఏర్పాటు చేశారు.

దేవస్థానంలో పూజలు చేస్తున్న భక్తులు

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED HELPERS

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-338958-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

తుడుందెబ్బ మహాసభలను విజయవంతం చేయాలి

కాసిపేట : కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

తిర్యాణి, నవంబర్ 17 : ఆదిలాబాద్ జిల్లాలోని ఉట్నూర్ మండలకేంద్రంలోని కుమ్రం భీం కమ్యూనిటీ హాలులో 20వ తేదీన నిర్వహించనున్న (ఆదివాసీ హక్కుల పోరాట సమితి) తుడుందెబ్బ మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి వెడ్మ భగవంతరావు, డివిజన్ అధ్యక్షుడు గెడం సుభాష్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని కుమ్రం భీం చౌరస్తాలో ఆదివారం వారు మాట్లాడారు. ఆదివాసుల సమస్యల పరిష్కారం, సంస్థాగత నిర్మాణం, ఆదివాసీ జాతిని ఐక్యంచేయడం, ఆదివాసులపై జరుగుతున్న దౌర్జన్యాలను ఎదుర్కొనేందుకు, తదితర సమస్యల పరిష్కారం కోరుతూ ఈ మహాసభలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 9 తెగల ఆదివాసులు పెద్ద ఎత్తున పాల్గొని, విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ మండలాధ్యక్షుడు తొడసం భాస్కర్, నాయకులు కోట్నాక ప్రవీణ్ కుమార్, కోట్నాక భారిక్రా, కోట్నాక గణపతి, ఆత్రం గోపాల్, ఆయా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాసిపేట, నవంబర్ 17 : తుడుందెబ్బ ఉమ్మడి జిల్లా మహాసభను విజయవంతం చేయాలని మండలాధ్యక్షుడు సంద్ర భూమయ్య పిలుపునిచ్చారు. కాసిపేట మండలంలోని దేవాపూర్‌లో గల కుమ్రం భీం చౌరస్తా వద్ద మహాసభ పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో తుడుందెబ్బ ప్రధాన కార్యదర్శి కుర్సింగ తిరుపతి, ఉపాధ్యక్షుడు సిడాం శంకర్, పల్లె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

దళారుల మాటలు నమ్మి మోసపోవద్దు

లక్షెట్టిపేట, నవంబర్ 17 : రైతులు దళారుల మాయమాటలు నమ్మి మోసపోవద్దని మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు సూచించారు. పట్టణంలోని ఆర్‌అండ్‌బీ విశ్రాంతి భవనంలో ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రైతులు కష్టపడి పండించిన పంటను నేరుగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు మాత్రమే వెళ్లి విక్రయించాలన్నారు. దండేపల్లి, లక్షెట్టిపేట మండలాల రైతులు యాసంగి సాగు పనులను మొదలు పెట్టుకోవాలని సూచించారు. రానున్న రోజుల్లో రెండు మండలాల్లో 4 చెక్ డ్యాంలను నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నామని చెప్పారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రేమ్‌చంద్, వైస్ చైర్మన్ అరీఫ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెల్ల నాగభూషణం, మండలాధ్యక్షుడు పింగిళి రమేశ్, జిల్లా నాయకులు గడ్డం త్రిమూర్తి, బియ్యాల తిరుపతి, ముత్తె సుధాకర్, కౌన్సిలర్ రాందేని వెంకటేశ్, దండేపల్లి మాజీ ఎంపీపీ గడ్డం శ్రీనివాస్, వైస్ ఎంపీపీ దేవేందర్‌రెడ్డి, నాయకులు పూర్ణచందర్‌రావు, కొత్త వెంకటేశ్వర్లు, నలిమెల సత్తన్న, అంకతి శ్రీనివాస్, నలిమెల రాజు, రంజిత్‌సింగ్, చిన్న వెంకటేశ్, రావుల రాజమౌళి, తోట రమేశ్, మడిపల్లి స్వామి, చిన్న రమేశ్, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

దండేపల్లి, నవంబర్17 : దండేపల్లి మండలం కొర్విచెల్మలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానన్నారు.

లైజన్ సెల్ ద్వారా సమస్యల పరిష్కారం

మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగేశ్వర్‌రావు

శ్రీరాంపూర్, నవంబర్ 17 : సింగరేణిస్థాయి లైజన్ సెల్ ద్వారా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంథోటి నాగేశ్వర్‌రావు పేర్కొన్నారు. శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. సింగరేణి ఎస్సీ, ఎస్టీ లైజన్ సెల్ ఆఫీసర్‌గా అజయ్‌కుమర్‌ను యాజమాన్యం నియమించిందన్నారు. దళిత, గిరిజన ఉద్యోగులు వారి సమస్యల పరిష్కారం కోసం లైజన్ ఆఫీసర్లను సంప్రదించాలని సూచించారు. ఆర్వోఆర్ ప్రకారం ఉద్యోగాలు భర్తీ చేయాలని కోరారు. కేంద్ర కమిటీ నాయకులు ఇరావుల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు డేగల ప్రవీణ్‌కుమార్, కార్యదర్శి అంద వెంకటేశ్, లక్ష్మణ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి వేల్పుల ప్రవీణ్, నాయుకులు పెద్దన్న, అశోక్, నర్సింగరావు, కమల్, తిరుపతి, శ్రావణ్, దాసు, రావుల శంకర్ పాల్గొన్నారు.

ఎస్సీ ఈడబ్ల్యూఏ నూతన కమిటీ

కమిటీ ఏర్పాటు పత్రాన్ని జీఎం శ్రీనివాస్‌కు అందజేస్తున్న సభ్యులు

తాండూర్/రెబ్బెన, నవంబర్ 17 : సింగరేణి కాలరీస్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ (ఎస్సీఈడబ్ల్యూఏ) బెల్లంపల్లి ఏరియా నూతన అడ్‌హక్ కమిటీని ఆ సంఘం జనరల్ సెక్రటరీ, ట్రెజరర్ ఆంథోటి నాగేశ్వర్‌రావు, జిమ్మిడి మల్లేశ్ ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నుకున్నారు. చీఫ్ అడ్వైజర్‌గా వెంకటేశ్, కన్వీనర్‌గా చంద్రగిరి అనిల్‌కుమార్, కో కన్వీనర్‌గా బొజ్జపల్లి రవీందర్, చీఫ్ ఆర్గనైజేషన్ సెక్రటరీగా సార్ల రమేశ్, ట్రెజరర్‌గా దుర్గం శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీగా తిరుసుల్లా రమేశ్, ఆర్గనైజేషన్ సెక్రటరీగా ఓరం కిరణ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా చెన్నమళ్ల మహేశ్, దుర్గం అ